R. REPUBLIC HINDUSTAN

RNI REG.NO. TELTEL/2021/83468

రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

సోమవారం | 03.02.2025 | హైదరాబాద్ www.republichindustan.in

## నేడు ప్రజా వాణి కార్యక్రమం

**ఆదిలాబాద్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం తేది:03.02.2025 న యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

# భారత విశ్వ విజేతగా మహిళ భారత జట్టు!




హైదరాబాద్ , ఫిబ్రవరి 02 :

భారత్ విశ్వ విజేతగా అవతరించింది. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్ లో టీమిండియా ఘన విజయం సాధించింది. 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రి కాను చిత్తు చేసి విశ్వ విజేతగా ఆవిర్భవించింది. తద్వారా వరుసగా రెండవ U-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 83 పరుగులకే కుప్పకూలిం ది. ఈ లక్ష్యాన్ని టీమిండి యా 11.2 ఓవర్లలో 1 వికె ట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది...



ఈ మ్యాచ్ లో తెలంగాణ అమ్మాయి ఓపెనర్ గొంగడి త్రిష ఆల్ రౌండ్ ప్రతిభ చాటింది. మొదట బౌలింగ్ లో మూడు వికెట్లు పడగొట్టిన ఈ తెలుగు తేజం ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ సత్తా చాటింది. 44 పరుగులతో నాటౌట్ గా నిలిచి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. .
ప్రపంచకప్ విజయం తో టీమ్ ఇండియా కొత్త సంవత్సరాన్ని అద్భుతంగా ప్రారంభించింది. వరుసగా రెండో ప్రపంచకప్ విజయం తర్వాత అండర్-19 మహి ళల టీమ్ ఇండియాకు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 2023లో షఫాలీ వర్మ నాయకత్వంలో టీమ్ ఇండియా మొదటి అండర్ 19 మహిళల T20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఇప్పు డు మరోసారి ప్రపంచకప్ ట్రోఫీ ని గెల్చుకుని భారత అమ్మాయిలు చరిత్ర సృష్టించారు.

## ఇండోనేషియాలోని జకార్తాలో శ్రీ సనాతన ధర్మ ఆలయం మహా కుంభాభిషేకం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం

భారత్, ఇండోనేషియాల మధ్య సంబంధం కేవలం భౌగోళిక-రాజకీయ పరిమితుల్లోనే కాకుండా, వేల సంవత్సరాల ఉమ్మడి సంస్కృతి, చరిత్రతో ముడిపడివుంది: ప్రధాని

సాంస్కృతిక విలువలు, వారసత్వం, ప్రాచీన సంప్రదాయాలు భారత్, ఇండోనేషియా ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంపొందిస్తున్నాయి: ప్రధానమంత్రి

రిపబ్లిక్ హిందుస్థాన్ , ఇండోనేషియ : ఇండోనేషియాలోని జకార్తాలో శ్రీ సనాతన ధర్మాలయం మహా కుంభాభిషేకం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో సందేశం ద్వారా ప్రసంగించారు. అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, మురుగన్ టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ పా.హషీమ్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ కోబాలన్, తమిళనాడు, ఇండోనేషియాకు చెందిన ప్రముఖులు, పూజారులు, ఆచార్యులు, ప్రవాస భారతీయులు, ఇండోనేషియా, ఇతర దేశాలకు చెందిన పౌరులు, ఈ దివ్యమైన, అద్భుతమైన ఆలయాన్ని సాకారం చేసిన ప్రతిభావంతులైన కళాకారులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకలో పాల్గొనడం తన అదృష్టమని, అధ్యక్షుడు ప్రబోవో హాజరు కావడం తనకు ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకం చేసిందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. జకార్తాకు భౌతికంగా దూరంగా ఉన్నప్పటికీ, ఈ కార్యక్రమానికి తాను మానసికంగా దగ్గరగా ఉన్నానని, ఇది బలమైన భారత్-ఇండోనేషియా సంబంధాలను ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. అధ్యక్షుడు ప్రబోవో ఇటీవల 140 కోట్ల మంది భారతీయుల అభిమానాన్ని ఇండోనేషియాకు తీసుకెళ్లారని, ఆయన ద్వారా ఇండోనేషియాలోని ప్రతి ఒక్కరూ ప్రతి భారతీయుడి శుభాకాంక్షలను అనుభూతి చెందినట్టు తాను భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. జకార్తా ఆలయ మహా కుంభాభిషేకం సందర్భంగా ఇండోనేషియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మురుగన్ భక్తులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తిరుప్పుగళ్ భజనల ద్వారా మురుగన్ కీర్తి కొనసాగాలని, అలాగే స్కంద షష్టి కవచం మంత్రాల ద్వారా సమస్త ప్రజల కు రక్షణ కలగాలని ప్రధాని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణం కలను సాకారం చేయడంలో కృషి చేసిన డాక్టర్ కోబాలన్ ను, ఆయన బృందాన్ని అభినందించారు.

"భారత్, ఇండోనేషియా మధ్య సంబంధాలు కేవలం భౌగోళిక- రాజకీయాలకు పరిమితం కాదు, వేలాది సంవత్సరాల భాగస్వామ్య సంస్కృతి, చరిత్రలో పాతుకుపోయాయి" అని ప్రధాన మంత్రి ఉద్వేగంగా అన్నారు. రెండు దేశాల మధ్య బంధం వారసత్వం, విజ్ఞానం, విశ్వాసం, పరస్పర విశ్వాసాలు, ఆధ్యాత్మికతపై ఆధారపడి ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ సంబంధంలో మురుగన్, రాముడు బుద్ధుడు కూడా ఉన్నారని అన్నారు. భారతదేశానికి చెందిన ఎవరైనా ఇండోనేషియాలోని ప్రంబనన్ ఆలయాన్ని సందర్శించినప్పుడు కాశీ, కేదార్ నాథ్ లలో ఉన్న మాదిరి ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతారని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో వాల్మీకి రామాయణం, కంబ రామాయణం, రామచరిత మానస్ వంటి భావోద్వేగాలను కాకవిన్, సెరాత్ రామాయణ కథలు ప్రతిబింబిస్తాయని ఆయన తెలిపారు. భారతదేశంలోని అయోధ్యలో ఇండోనేషియా రామ్ లీలాను కూడా నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. బాలిలో "ఓం స్వస్తి-అస్తు" వింటే భారత్ లోని వేద పండితుల ఆశీస్సులు గుర్తుకు వస్తాయని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఇండోనేషియాలోని బోరోబుదూర్ స్తూపం భారత్లోని సారనాథ్, బుద్ధగయలో కనిపించే బుద్ధుడి బోధనల తో సమానమైన సందేశాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒడిశాలో జరిగే బలి జాత్రా ఉత్సవం పురాతన కాలంలో భారతదేశం, ఇండోనేషియాల మధ్య ఉన్న

# కేంద్ర బడ్జెట్అద్భుతం

- *భద్రతపై ప్రత్యేక దృష్టితో రైల్వేకు వరుసగా భారీ కేటాయింపులను కొనసాగిస్తున్నందుకు ప్రధానికి, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలిపిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్*
- *వచ్చే 2 నుంచి 3 ఏళ్లలో ప్రజల ప్రయాణ అనుభవంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అందుబాటులోకి రానున్న 200 కొత్త వందే భారత్ రైళ్లు, 100 అమృత్ భారత్ రైళ్లు, 50 నమో భారత్ ర్యాపిడ్ రైల్ , 17,500 జనరల్ నాన్ ఏసీ కోచ్ లు*
- *ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 1.6 బిలియన్ టన్నుల సరుకు రవాణా లక్ష్యంతో ప్రపంచంలోనే రెండో అత్యధిక సరుకు రవాణా రైల్వేగా అవతరించనున్న భారతీయ రైల్వే*

రిపబ్లిక్ హిందూస్థాన్ , ఢిల్లీ : కేంద్ర బడ్జెట్‌లో భారీ కేటాయింపు నేపథ్యంలో, భారతీయ రైల్వే మరింత వేగంగా, సురక్షితంగా, సౌకర్యవంతంగా విస్తరించేందుకు సిద్ధంగా ఉంది. వచ్చే 2-3 సంవత్సరాల్లో, దేశం మొత్తం మీద 200 కొత్త వందే భారత్ రైళ్లు, 100 అమృత్ భారత్ రైళ్లు, 50 నమో భారత్ రాపిడ్ రైళ్లు, 17,500 సాధారణ (నాన్-ఏసీ) కోచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఇది భారత రైల్వే ప్రయాణాన్ని మరింత విస్తృతం, సౌకర్యవంతం, సమర్థవంతం చేస్తుంది. కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉందని అభివర్ణించిన కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్, ఐటీ శాఖ మంత్రి మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2,52,000 కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని రైల్వే మంత్రిత్వ శాఖకు స్థూల బడ్జెట్ మద్దతుగా కేటాయించినందుకు ప్రధాన మంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్త రైళ్లు, ఆధునిక బోగీలు దిగువ, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

కేంద్ర బడ్జెట్ వికసిత్ భారత్ కు మార్గ సూచిక అని కేంద్రమంత్రి అన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రైల్వే మౌలిక వృద్ధి ప్రాజెక్టుల కోసం మొత్తం రూ. 4.6 లక్షల కోట్లు కేటాయించారని, ముఖ్యంగా భద్రతపై దృష్టి సారిస్తూ, ఈ సంవత్సరానికి రూ. 1.16 లక్షల కోట్లను రైల్వే భద్రత పెంపు కోసం వివిధ ప్రాజెక్టుల ద్వారా ఖర్చు చేయనున్నారు. లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత శ్రీ అశ్విని వైష్ణవ్ రైల్ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ, ఈ బడ్జెట్ పెట్టుబడుల ద్వారా ఉపాధిని సృష్టించడమే కాకుండా, తగ్గిన ఆదాయపు పన్ను భారం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటను అందిస్తుందని అన్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో మాదిరిగానే, భారతీయ రైల్వేకు ప్రభుత్వం ఈసారి కూడా రూ. 2,52,000 కోట్లను కేటాయించింది. ఇంకా రైల్వే ఖర్చుల కోసం, ఆధునికీకరణను వేగవంతం చేయడానికి బడ్జెట్‌కు వెలుపలి వనరుల ద్వారా రూ. 10,000 కోట్లు అదనంగా కేటాయించింది. దీంతో, రైల్వే మౌలిక సదుపాయాల కోసం మొత్తం మూలధన వ్యయం (కాపెక్స్)రూ. 2,62,000 కోట్లకు చేరుకుంది. దీని అర్థం ఆస్తులు, సేకరణ, నిర్మాణం, భర్తీపై స్థూల బడ్జెట్ కేటాయింపు (రైల్వే భద్రతా నిధి,రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ తో సహా) నుండి మాత్రమే కాకుండా భారతీయ రైల్వేల సాధారణ ఆదాయాల నుండి కూడా ఖర్చు చేస్తారు. రూ 200 కోట్ల నిర్భయ నిధి కూడా బడ్జెట్లో ఉంది. రైల్వే తన అంతర్గత వనరుల నుంచి అదనంగా రూ.3,000 కోట్లు సమీకరించనుంది.

వ్యూహాత్మక మార్గాల నిర్వహణ నష్టాలకు తిరిగి చెల్లింపుల కోసం 2025-26 బడ్జెట్ అంచనాలో రూ.2739.18 కోట్లు కేటాయించారు. ఇది 2024-25 సవరించిన

### కేంద్ర బడ్జెట్అద్భుతం.....

అంచనాల (2602.81 కోట్లు) కంటే ఎక్కువ. జాతీయ ప్రాజెక్టులకు మార్కెట్ రుణాల చెల్లింపుల కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.706 కోట్లు కేటాయించారు. దీంతో గత ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనాలో రూ.2,79,000 కోట్లుగా ఉన్న భారతీయ రైల్వేల నికర ఆదాయ వ్యయం ఈ ఏడాది బడ్జెట్ అంచనాలో రూ.3,02,100 కోట్లకు చేరింది. 2013-14లో కేవలం రూ.28,174 కోట్లతో పోలిస్తే ఈ ఆర్థిక

## పట్టణం లోని రిమ్స్ ఆసుపత్రిలో ఎన్సిడి క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : రిమ్స్ ఆసుపత్రిలో అసాంక్రమిక వ్యాధుల చే బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు ఎన్సిడి క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం రోగులను పరీక్షించే గది, వ్యాధిగ్రస్తులకు సేవలు అందించే గదులను జిల్లా పాలనాధికారి సందర్శించారు.

ఎన్సిడి క్లినిక్ లో అసాంక్రమిక వ్యాధులతో (. బి పి, మధుమేహం, క్యాన్సర్ మొదలైనవి) వాటితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని ఆన్నారు.

ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్, ఎన్సిడి జిల్లా కార్యక్రమ అధికారి శ్రీధర్ ఆసుపత్రి సుపరెండెంట్ అశోక్ , గజానన్, అదనపు డిఎం హెచ్ వో , డిటిసివో సుమలత , వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ కాంగ్రెస్?



హైదరాబాద్:ఫిబ్రవరి 02
అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే.. హైదరాబాద్ శివారులోని ఓ ఫాంహౌస్‌లో ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసిన ట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం వార్తలు వస్తున్నాయి.

ఓ మంత్రి వ్యవహార శైలిపై వీరు గుర్రుగా ఉన్నారని.. పనుల కోసం కలిసి ఒత్తిడి చేద్దామని భేటీలో చర్చించినట్లు గత రెండు, మూడ్రోజులుగా ప్రచారం జరుగుతోంది. శనివారం సాయంత్రం జరిగిన మంత్రుల భేటీలో ఈ వ్యవహారంపై చర్చ జరగ్గా.. గట్టిగానే వ్యవహరిద్దామని సీఎం, కొందరు మంత్రులు పేర్కొన్నట్లు తెలిసింది.
ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఎమ్మెల్యే లు సమావేశమైన మాట నిజమేనని స్పష్టం చేసారు. కానీ తాము రహస్యంగా భేటీ కాలేదని చెప్పారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు కలిసి మాట్లాడుకోవద్దా? అని ప్రశ్నించారు. తాను ఏ ఫైల్ కూడా రెవెన్యూ మంత్రి దగ్గర పెట్టలేదన్నారు. సీఎం రేవంత్, దీపాదాస్ మున్షీని కలిశాక పూర్తి వివరాలు చెబుతానని అన్నారు.

## బడ్జెట్లో బీసీ ఎస్సీ ఎస్టి లకు తీవ్ర అన్యాయం : డి.ఎస్.పి

– స్టేట్ సెక్రెటరీ అన్నెల లక్ష్మణ్

రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ :: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ ఎస్సి ఎస్టీ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ ఆరోపించారు. ఆదివారం అయన ఇచ్చోడలో విలేకరులతో మాట్లాడుతూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న తప్పులే కేంద్ర ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని బడుగు బలహీనవర్గాలకి ఉచిత విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పనలో ఏలాంటి శ్రద్ధ తీసుకోక పోగ రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు విద్య వైద్యం చేతినిండా పని కల్పించడానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. అదిలాబాద్ జిల్లాకి తెలంగాణకి కేంద్ర బడ్జెట్లో ఎలాంటి లబ్ధి చేకూరకపోవడం చాలా బాధాకరమన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అగ్రకుల పార్టీలు అధికారంలో ఉన్నంతవరకు అణగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉంటుందని అందుకే ఆకలి హక్కుల ఉద్యమాలతో పాటు అధికార ఉద్యమాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారాన్ని సాధించాలని అన్నారు. 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు అధికారాన్ని సాధించేందుకు ధర్మసమాజ్ పార్టీ తీవ్రంగా కృషి చేస్తుందని ఇందులో తెలంగాణలోని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు శేఖర్ అశోక్ శ్రీనివాస్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలను గుర్తుచేస్తుందని చెప్పారు.నేటికీ భారతీయులు గరుడ ఇండోనేషియా ఎయిర్‌లైన్స్‌లో ప్రయాణించినప్పుడు, ఉభయ దేశాల మధ్య ఉన్న ఉమ్మడి సంస్కృతిని స్పష్టంగా చూడగలుగుతున్నారని ఆయన పేర్కొన్నారు.

భారత్, ఇండోనేషియా మధ్య సంబంధాలు అనేక బలమైన దారాలతో అల్లుకుందని, అధ్యక్షుడు ప్రబోవో ఇటీవల భారత పర్యటన సందర్భంగా, ఈ ఉమ్మడి వారసత్వంలోని అనేక అంశాలను ఎంతో ఆస్వాదించారని ప్రధాని పేర్కొన్నారు. జకార్తాలో కొత్తగా నిర్మించిన ఈ గొప్ప మురుగన్ ఆలయం శతాబ్దాల నాటి వారసత్వానికి కొత్త సువర్ణ అధ్యాయాన్ని జోడిస్తుందని, ఈ ఆలయం విశ్వాసానికి, సాంస్కృతిక విలువలకు కొత్త కేంద్రంగా మారుతుందని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

జకార్తాలోని మురుగన్ దేవాలయంలో మురుగన్ మాత్రమే కాకుండా అనేక ఇతర దేవతలు కూడా ఉన్నారని పేర్కొన్న శ్రీ మోదీ, ఈ వైవిధ్యం, బహుళత్వం మన సంస్కృతికి పునాది అని చెప్పారు. ఇండోనేషియాలో ఈ భిన్నత్వ సంప్రదాయాన్ని 'భిన్నెకా తుంగల్ ఇకా' అని, భారత్ లో భిన్నత్వంలో ఏకత్వం అని పిలుస్తారని తెలిపారు. ఇండోనేషియా, భారత్ రెండింటిలోనూ భిన్న మతాల ప్రజలు ఇంత సామరస్యంతో జీవించడానికి ఈ భిన్నత్వాన్ని అంగీకరించడమే కారణమని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని స్వీకరించడానికి ఈ పవిత్రమైన రోజు మనకు స్ఫూర్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు.

"సాంస్కృతిక విలువలు, వారసత్వం, భారత్, ఇండోనేషియా దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంపొందిస్తున్నాయి" అని శ్రీ మోదీ అన్నారు. ప్రంబనన్ ఆలయాన్ని పరిరక్షించాలని ఉమ్మడిగా తీసుకున్న నిర్ణయం, బోరబుదూర్ బౌద్ధాలయం పట్ల ఉమ్మడి నిబద్ధతను ఆయన ప్రస్తావించారు. అయోధ్యలో ఇండోనేషియా రామ్ లీలాను ప్రస్తావిస్తూ, ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. అధ్య క్షుడు ప్ర బోవోతో క లిసి తాము ఈ దిశలో వేగంగా ముందుకు సాగుతామని ప్రధాన మంత్రి విశ్వాసం వ్య క్తం చేశారు. గతమే బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని పేర్కొన్నారు. ఆలయ మహా కుంభాభిషేకం సందర్భంగా అధ్యక్షుడు ప్రబోవోకు కృతజ్ఞతలు తెలుపుతూ, అందరినీ అభినందిస్తూ ప్రధాని తమ ప్రసంగాన్ని ముగించారు.

## లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు నివాసంలో ఆదిలాబాద్ బేల తాంసి మండలాల లింగాయత్ లింగ బలిజ సంఘం సభ్యుల నూతన కార్యవర్గాన్ని బోత్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు మన్మధ స్వామి అనుభవ మండపం ట్రస్ట్ చైర్మన్ సోన్ టక్కే ఆనంద్ రావు ట్రస్ట్సభ్యులు లాంఢాడే నాగనాథ్ అప్ప లింగాయత్ లింగ బలిజ జంగమ సమాజ పెద్దలు అన్నదానం శివప్రసాద్ సభ్యుల పెద్దల సమక్షంలో ఆదివారం సాయంత్రం బోత్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావుఇంటి ఆవరణంలో లింగాయత్ లింగ బలిజ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదిలాబాద్ మండల్ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులుగా శంకర్ దేశముఖ బేలా మండల అధ్యక్షులుగా చంద్రశేఖర్ ను సంఘ సభ్యులు అందరూ ఏకంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు ఆనంద్ రావు ట్రస్ట్ సభ్యులు నాగనాతప్ప మాట్లాడుతూ సంఘం సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా మీ యొక్క స్తోమతను బట్టి గుడిహత్నూర్ మండలంలోని కోలారీ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహాత్మా బసవేశ్వర్ మన్మథ స్వామి ఆలయ నిర్మాణం కోసం నిధుల సేకరణ చేయడం జరుగుతుందని కాబట్టి ఉమ్మడి జిల్లాలోని లింగాయత్ లింగ బలిజ జంగమ సమాజ కుల పెద్దలు బాంధవులు మన్మథ స్వామి ట్రస్ట్ భవనం కోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ నెల 16న గుడి హత్నూర్ మండల్ కోలారి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహాత్మా బసవేశ్వర మన్మధ స్వామి మండపం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ నిర్మల్ కొమురం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల్ జిల్లాలోని లింగాయత్ లింగ బలిజ జంగమ సమాజ్ కుల బాంధవులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ట్రస్ట్ అధ్యక్షులు ఆనంద్ రావు సభ్యులు నాగనాథ్ అప్ప లామ్ దాడే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నార్నూర్ తాంసి బేల గుడిహత్నూర్ మండలాల లింగాయత్ లింగ బలిజ జంగమ సమాజ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి భాగం

సంవత్సరం స్థూల బడ్జెట్ మద్దతు దాదాపు 9 రెట్లు పెరిగింది.

ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 1.6 బిలియన్ టన్నుల సరుకు రవాణాతో భారతీయ రైల్వే రెండో అత్యధిక సరుకు రవాణా రైల్వేగా అవతరించనుందని కేంద్ర మంత్రి మీడియాకు తెలిపారు. 2047 నాటికి గంటకు 250 కిలోమీటర్ల వేగంతో 7000 కిలోమీటర్ల హైస్పీడ్ రైల్ నెట్ వర్క్ ను కలిగి ఉండాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సుస్థిరత గురించి మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారతీయ రైల్వేలు 100 శాతం విద్యుదీకరణను సాధిస్తాయని రైల్వే మంత్రి పేర్కొన్నారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లను బడ్జెట్ లో శిలాజేతర ఇంధన వనరుగా ప్రకటించినందున, భారతీయ రైల్వేలు మన విద్యుదీకరణ ప్రయత్నాలలో ముందంజలో ఉంటాయి.

## కేంద్ర బడ్జెట్ లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం



రిపబ్లిక్ హిందూస్థాన్ , ఆదిలాబాద్ : ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ కేంద్ర బడ్జెట్ లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ఆదివారం మాట్లాడుతు కేంద్ర బడ్జెట్ లో ఆదివాసీలకు ఎలాంటి కేటాయింపులు పెంచకుండా గతంలో ఇచ్చిన దానికంటే మరింత తక్కువగా ఇవ్వడం సరికాద్దన్నారు కేంద్రం ఆదివాసీల అభివృద్ధినీ మరిచిందని అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని గోవింద్ నాయక్ ఆత్రం రాజేశ్వర్ మండిపడ్డారు

# కేంద్ర బడ్జెట్ 2025-26 ముఖ్యాంశాలు

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో శనివారం కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ ముఖ్యాంశాలు:

## బడ్జెట్ అంచనాలు 2025-26

- అప్పుల రూపంలో సమకూరే సొమ్ములు మినహా మొత్తం వసూళ్లు రూ. 34.96 లక్షల కోట్లు, మొత్తం వ్యయం రూ. 50.65 లక్షల కోట్లుగా ఉంటాయని అంచనా.
- నికర పన్ను రాబడుల అంచనా రూ.28.37 లక్షల కోట్లు.
- ద్రవ్యలోటు జీడీపీలో 4.4 శాతంగా ఉంటుందని అంచనా.
- స్థూల మార్కెట్ రుణాలు రూ.14.82 లక్షల కోట్లుగా ఉండొచ్చు.
- 2025-26 లో మూలధన వ్యయం రూ. 11.21 లక్షల కోట్లు (జీడీపీలో 3.1 శాతం).

**అభివృద్ధికి తొలి చోదకశక్తిగా వ్యవసాయం**

ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన – వ్యవసాయ జిల్లాల అభివృద్ధి కార్యక్రమం

- రాష్ట్రాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తక్కువ ఉత్పాదకత, ఓ మోస్తరు పంటల సాంద్రత, సగటు కన్నా తక్కువ రుణ సదుపాయాలు ఉన్న 100 జిల్లాలు దీని పరిధిలోకి రానున్నాయి. 1.7 కోట్ల మంది రైతులకు దీని ద్వారా ప్రయోజనం కలుగుతుంది.

గ్రామాల శ్రేయస్సు, అభ్యున్నతి

- నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులు, సాంకేతికత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం కలిగించడం ద్వారా వ్యవసాయంలో స్వల్ప ఉద్యోగిత సమస్యను పరిష్కరించడం కోసం వివిధ రంగాల మధ్య సమన్వయంతో సమగ్ర కార్యక్రమాన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రారంభించనున్నారు.

అభివృద్ధికి మూడో చోదకశక్తిగా పెట్టుబడులు

I. ప్రజల సంక్షేమంపై పెట్టుబడి

సాక్షం అంగన్వాడి, పోషణ్ 2.0

- పోషకాహారాన్ని అందించడానికి చేసే ఖర్చులు సమయానుగుణంగా పెరుగుతాయి.

అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు

- రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 50,000 అటల్ టింకరింగ్ ప్రయోగశాలల ఏర్పాటు

ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం

- భారత్‌నెట్ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం కల్పిస్తారు.

**భారతీయ భాషా పుస్తక్ పథకం**

- పాఠశాల, ఉన్నత విద్యలో డిజిటల్ విధానంలో భారతీయ భాషల పుస్తకాలను అందించేందుకు భారతీయ భాషా పుస్తక్ పథకాన్ని ప్రకటించారు.

**నైపుణ్యాలను మెరుగపరిచేందుకు జాతీయ నైపుణ్య కేంద్రాలు**

- 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' లో భాగంగా తయారీరంగానికి తగిన విధంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలు, భాగస్వామ్యాలతో కూడిన 5 జాతీయ నైపుణ్య కేంద్రాలను నెలకొల్పుతారు.

**ఐఐటీల సామర్థ్య విస్తరణ**

- 2014 తర్వాత ప్రారంభించిన 5 ఐఐటీల్లో మరో 6,500 మంది విద్యార్థులకు విద్యను అందించేలా అదనపు సౌకర్యాలను కల్పిస్తారు.

**విద్యారంగంలో కృత్రిమ మేధ వినియోగానికి నైపుణ్య కేంద్రం**

- రూ. 500 కోట్ల వ్యయంతో విద్యారంగంలో కృత్రిమ మేధ వినియోగానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

వైద్య విద్య విస్తరణ

- వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో వచ్చే ఏడాది అదనంగా మరో 10,000 సీట్లను జోడిస్తారు. వచ్చే ఐదేళ్లలో ఈ సంఖ్య 75,000కు పెరగనుంది.

**అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు**

- రానున్న మూడేళ్లలో అన్ని జిల్లాల ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. తొలుత 2025-26 లో 200 కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

**పట్టణ జీవనోపాధిని మెరుగుపరచడం**

- పట్టణ ప్రాంత కార్మికుల సామాజిక-ఆర్థిక అభ్యున్నతికి, వారి ఆదాయాన్ని పెంపొందించి, స్థిరమైన జీవనోపాధిని అందించే పథకాన్ని ప్రకటించారు.

**పీఎం స్వనిధి**

- బ్యాంకులు అందించే రుణాల పరిమితి పెంపు, రూ.30,000 పరిమితితో యూపీఐ అనుసంధాన క్రెడిట్ కార్డులు అందించడం, సామర్థ్య నిర్మాణాన్ని పెంపొందించేలా ఈ పథకాన్ని మెరుగుపరిచారు.

ఆన్లైన్ వేదికల్లో పనిచేసేవారి సంక్షేమానికి సామాజిక భద్రతా పథకం

- గిగ్ వర్కర్లకు గుర్తింపు కార్డులు, ఈ-శ్రామ్ పోర్టల్లో నమోదు, పీఎం జన ఆరోగ్య యోజన ద్వారా ఆరోగ్య సేవలను ప్రభుత్వం అందిస్తుంది.

II. ఆర్థిక ప్రగతికి పెట్టుబడులు

మౌలికవసతుల కల్పను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం

- పీపీపీ పద్దతిలో మూడేళ్ల కాలానికి అమలు చేయాల్సిన పథకాలను మౌలికవసతులకు సంబంధించిన మంత్రిత్వ శాఖలు తయారుచేస్తాయి. ఈ విషయంలో రాష్ట్రాలకు సైతం ప్రోత్సాహం అందుతుంది.

మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రాలకు చేయూత

- మూలధన పెట్టుబడి వ్యయం, ప్రోత్సాహకాలు, సంస్కరణల నిమిత్తం రాష్ట్రాలకు 50 ఏళ్ల పాటు వడ్డీ రహిత రుణాలు అందించేందుకు 1.5 లక్షల కోట్ల వ్యయ ప్రతిపాదన.

**ఆస్తుల విక్రయ ప్రణాళిక 2025-30**

- ప్రకటించిన కొత్త ప్రాజెక్టుల నుంచి రూ. 10 లక్షల కోట్ల సంపాదించేలా 2025-30 కు రెండో ప్రణాళిక

**జల్ జీవన్ మిషన్**

- ప్రాజెక్టు వ్యయ అంచనాను పెంచి 2028 వరకు ఈ పథకాన్ని పొడిగించారు.

**అర్బన్ ఛాలెంజ్ ఫండ్**

- 'అభివృద్ధి కేంద్రాలుగా నగరాలు', 'నగరాల సృజనాత్మక పునరాభివృద్ధి' 'నీరు, పారిశుధ్యం' తదితర ప్రతిపాదనలను అమలు చేసేందుకు రూ.లక్ష కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రకటించారు. 2025-26 ఏడాదికి రూ.10,000 కోట్లు కేటాయించారు.

వికసిత్ భారత్ సాధనకు అణుశక్తి కార్యక్రమం

- అణశక్తి చట్టానికి సవరణలు, పౌర అణు నష్ట పరిహార చట్టం అమలు.
- రూ. 20,000 కోట్ల అంచనా వ్యయంతో చిన్న మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్)ల పరిశోధన, అభివృద్ధికి అణశక్తి కార్యక్రమ రూపకల్పన. స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఎస్ఎంఆర్‌లు 2033 నాటికి కార్యకలాపాలు ప్రారంభిస్తాయి.

నౌకా నిర్మాణం

- నౌకా నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు అందించే విధానానికి సంస్కరణలు
- నిర్దేశించిన పరిమాణం కంటే పెద్దవిగా ఉన్న నౌకలను మౌలిక వసతుల హార్మోనైజ్డ్ మాస్టర్ లిస్ట్ (హెచ్ఎంఎల్)లో చేరుస్తారు.

నౌకా వాణిజ్య అభివృద్ధి నిధి

- రూ. 25,000 కోట్ల కార్పస్‌తో నౌకా వాణిజ్య అభివృద్ధి నిధి ఏర్పాటు. దీనిలో 49 శాతం ప్రభుత్వ వాటా కాగా మిగిలిన మొత్తాన్ని పోర్టుల, ప్రవేటు రంగ సంస్థలు సమకూరుస్తాయి.

ఉడాన్ - ప్రాంతీయ అనుసంధాన పథకం

- రానున్న పదేళ్లలో 120 కొత్త ప్రదేశాలను అనుసంధానిస్తూ, 4 కోట్ల ప్రయాణీకులను గమ్య స్థానాలకు చేరవేసేలా ఉడాన్ పథకానికి మార్పులు చేశారు.
- కొండ ప్రాంతాలు, ఆకాంక్షాత్మక, ఈశాన్య ప్రాంత జిల్లాల్లో హెలిప్యాడ్లు, చిన్న విమానాశ్రయాలకు తోడ్పాటు అందిస్తారు.

బీహార్లో కొత్త విమానాశ్రయాలు

- బీహార్లో కొత్త విమానాశ్రయాల నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే పాట్నా విమానాశ్రయం, బిహ్తాలోని విమానాశ్రయాల సామర్థ్యాన్ని విస్తరిస్తారు.

మిథిలాంచల్లో పశ్చమి కోషి కాల్వ ప్రాజెక్టు

- బీహార్లోని పశ్చిమ కోషి కాల్వ ఈఆర్ఎం ప్రాజెక్టుకు ఆర్థిక సాయం.

గనుల రంగంలో సంస్కరణలు

- గనుల తవ్వకాల వ్యర్థాల నుంచి కీలకమైన ఖనిజాల సేకరణకు ఒక విధానాన్ని తీసుకువచ్చారు.

స్వామిహ్ నిధి 2

- ప్రభుత్వం, బ్యాంకులు, ప్రవేటు పెట్టుబడిదారుల సాయంతో ఒక లక్ష గృహాలను వేగంగా నిర్మించడమే లక్ష్యంగా రూ. 15,000 కోట్ల నిధిని ప్రకటించారు.

ఉద్యోగ ఆధారిత పర్యాటకాభివృద్ధి

- రాష్ట్రాల సహకారంతో దేశంలోని 50 అగ్రశ్రేణి పర్యాటక ప్రాంతాలను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయనున్నారు.

III. ఆవిష్కరణలకు పెట్టుబడి

పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ

- జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రకటించిన ప్రైవేట్ రంగ ఆధారిత పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల కార్యక్రమాన్ని అమలు చేయడానికి రూ. 20,000 కోట్ల కేటాయింపు

**అంకుర సంస్థలకు నిధులు**

- తర్వాతి తరం అంకుర సంస్థలను ప్రోత్సహించేందుకు వివిధ మార్గాల ద్వారా నిధులు

పీఎం రీసెర్చ్ ఫెలోషిప్

- మెరుగైన ఆర్థిక సాయంతో ఐఐటీలు, ఐఐసీల్లో సాంకేతిక పరిశోధనకు 10,000 ఫెలోషిప్‌లు

మొక్కల్లోని జీవ పదార్థాల కోసం జన్యుబ్యాంకు

- భవిష్యత్తులో ఆహారం, పోషకాహార భద్రత కోసం 10 లక్షల మొక్కల జన్యువులతో రెండో జన్యుబ్యాంకు ఏర్పాటు

జాతీయ జియోస్పేషియల్ మిషన్

- జియోస్పేషియల్ మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి, సమాచార సేకరణకు జాతీయ జియోస్పేషియల్ కార్యక్రమాన్ని ప్రకటించారు.

జ్ఞాన భారతం కార్యక్రమం

- విద్యాసంస్థలు, మ్యూజియంలు, గ్రంథాలయాలు, వ్యక్తుల నుంచి షుమారు కోటి పురాతన రాత ప్రతులను సేకరించి వాటిని భద్రపరిచేందుకు జ్ఞాన భారతం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు.

అభివృద్ధికి నాలుగో చోదకశక్తిగా ఎగుమతులు

ఎగుమతుల ప్రోత్సాహక కార్యక్రమం

- వాణిజ్యం, ఎంఎస్ఎంఈ, ఆర్థిక మంత్రిత్వశాఖలు, విభాగాల సంయుక్త లక్ష్యాలతో ఎగుమతుల ప్రోత్సాహక కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తారు.

**భారత్ ట్రేడ్ నెట్**

- అంతర్జాతీయ వాణిజ్య కార్యకలాపాల నిర్వహణ, ఆర్థిక పరిష్కారాల నిమిత్తం ఏకీకృత వేదికగా 'భారత్ ట్రేడ్ నెట్' (బీటీఎన్) ను ఏర్పాటు చేస్తారు.

**జీసీసీకి జాతీయ నియమావళి**

- ద్వితీయ శ్రేణి నగరాలను అంతర్జాతీయ సామర్థ్య కేంద్రాలు (జీసీసీ)గా మార్చేందుకు రాష్ట్రాలకు మార్గనిర్దేశం చేసేలా జాతీయ నియమావళి రూపకల్పన

సంస్కరణలే ఊతంగా ఆర్థిక రంగంలో సంస్కరణలు-అభివృద్ధి

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ)

- పూర్తి ప్రీమియాన్ని భారత్‌లో పెట్టుబడి పెట్టే బీమా కంపెనీలకు ఆ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచనున్నారు.

క్రెడిట్ ఎన్‌హాన్స్‌మెంట్ ఫెసిలిటీని తీసుకురానున్న నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ (ఎన్ఏబీఎఫ్ఐడీ)

- మౌలిక సదుపాయాల రంగానికి కార్పొరేట్ బాండ్లను అందించడానికి నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ (ఎన్ఏబీఎఫ్ఐడీ) ఒక 'పార్షియల్ క్రెడిట్ ఎన్హాన్స్‌మెంట్ ఫెసిలిటీ'ని ఏర్పాటు చేస్తుంది.

**గ్రామీణ్ క్రెడిట్ స్కోరు**

- స్వయంసహాయ బృందాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యుల, గ్రామీణ ప్రాంతాల ప్రజల రుణ అవసరాలను తీర్చడానికి ప్రభుత్వ రంగ బ్యాంకులు 'గ్రామీణ్ క్రెడిట్ స్కోర్' ను రూపొందిస్తాయి.

**పింఛను రంగం**

- పింఛను రంగంలో కొత్త కొత్త పథకాలను రూపొందించడంతోపాటు వాటికి సంబంధించిన నియంత్రణపూర్వక సమన్వయాన్ని అందించడానికి ఒక ఫోరమ్‌ను ఏర్పాటు చేస్తారు.

నియంత్రణపూర్వక సంస్కరణల కోసం ఉన్నత స్థాయి కమిటీ

- ఆర్థికేతర రంగంలోని అన్ని నియమాలు, ధ్రువీకరణలు, లైసెన్సులతోపాటు అనుమతులను సమీక్షించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు.

రాష్ట్రాలకు పెట్టుబడి స్నేహపూర్వక సూచీ

- రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని ఒక పెట్టుబడులకు అనుకూలమైన సూచీని ఈ ఏడాది ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. స్పర్ధాత్మక సహకార ప్రధాన సమాఖ్యవాదం స్ఫూర్తిని పెంచడమే దీని ఉద్దేశం.

జన్ విశ్వాస్ బిల్లు 2.0

- వివిధ చట్టాల్లోని 100కు పైగా నిబంధనలను నేరాలపరిధిలో నుంచి తప్పించే ఉద్దేశంతో జన్ విశ్వాస్ బిల్లు 2.0ను తీసుకువస్తారు.

**పార్ట్ బి**

ప్రత్యక్ష పన్నులు

- రూ. 12 లక్షల ఆదాయం వరకు (అంటే కేపిటల్ గెయిన్స్ వంటి ప్రత్యేక రేటుండే ఆదాయం కానిది, సగటున నెలకు రూ. 1 లక్ష ఆదాయం అన్నమాట) కొత్త విధానంలో ఎలాంటి వ్యక్తిగత ఆదాయపు పన్నును చెల్లించనక్కరలేదు.
- ఈ పరిమితి స్టాండర్డ్ డిడక్షన్ రూ.75,000 గా ఉన్న కారణంగా జీతం అందుకొంటూ పన్ను చెల్లించే వారి విషయంలో రూ. 12.75 లక్షల వరకు పన్ను చెల్లించనక్కర్లేదు.
- ఈ కొత్త పన్ను స్వరూపం మధ్యతరగతి వారికి పన్నులో చెప్పుకోదగ తగ్గింపునివ్వడంతోపాటు ఖర్చు చేయడానికి వారి వద్ద మరింత డబ్బు మిగిలేటట్లు చేయనుంది. దీనితో కుటుంబ వినియోగం, పొదుపు, పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుంది.
- కొత్త ఆదాయపు పన్ను బిల్లు పాఠం స్పష్టంగా, సూటిగా ఉండబోతోంది. పన్ను చెల్లింపుదారులు, పన్ను వసూళ్ల యంత్రాంగం సులభంగా అర్థం చేసుకొనేందుకు వీలుగా దీనిని రూపొందిస్తారు. పన్నులు రూఢిగా వసూలు అయ్యేటట్లు, న్యాయస్థానాలలో దావాలు దాఖలు కావడాన్ని తగ్గించాలనేది దీనిలోని ఉద్దేశం.
- ప్రత్యక్ష పన్నుల రూపేణా దాదాపుగా రూ. 1 లక్ష కోట్ల రాబడిని (రెవిన్యూ) ప్రభుత్వం కోల్పోయే అవకాశం ఉందని అంచనా వేశారు.

సవరించిన పన్ను రేట్ల స్వరూపం

కొత్త పన్ను విధానంలో సవరించిన పన్ను రేటు స్వరూపం ఈ కింది విధంగా ఉండబోతోంది:

0-4 లక్షల రూపాయలు

పన్ను ఏమీ లేదు, 4-8 లక్షల రూపాయల

5 శాతం, 8-12 లక్షల రూపాయలు

10 శాతం, 12-16 లక్షల రూపాయలు

15 శాతం, 6-20 లక్షల రూపాయలు, 20 శాతం, 20- 24 లక్షల రూపాయలు, 25 శాతం, 24 లక్షల రూపాయలకు పైన

30 శాతం

- ఇబ్బందుల్నితగ్గించడానికి టీడీఎస్, టీసీఎస్‌లను క్రమబద్ధీకరించారు
  - మూలం వద్ద పన్ను మినహాయింపు (ట్యాక్స్ డిడక్షన్ ఎట్ సోర్స్.. టీడీఎస్)ను క్రమబద్ధీకరిస్తారు. దీని కోసం రేట్లతోపాటు టీడీఎస్‌ను తగ్గిస్తున్న త్రెషోల్డుల సంఖ్యను కూడా తగ్గించనున్నారు.
  - సీనియర్ సిటిజన్లకు వడ్డీపై పన్ను మినహాయింపు పరిమితిని ఇప్పుడున్న రూ. 50,000 నుంచి రెట్టింపు చేసి రూ. 1 లక్ష గా చేశారు.
  - అద్దెపై టీడీఎస్‌కు ఇప్పుడున్న వార్షిక పరిమితి రూ. 2.40 లక్షలు. దీనిని రూ. 6 లక్షలకు పెంచారు.
  - దేశం బయటి నుంచి దేశంలోకి పంపిస్తున్న డబ్బుల (రెమిటెన్సెస్)పై రిజర్వు బ్యాంకు నిర్దేశించిన లిబరలైజ్‌డ్ రెమిటెన్స్ స్కీము (ఎల్ఆర్ఎస్)లో భాగంగా ట్యాక్స్ ఎట్ సోర్స్ (టీసీఎస్)ను వసూలు చేయడానికి వర్తింపచేస్తున్న త్రెషోల్డును రూ. 7 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు.
  - టీడీఎస్‌ను అధిక స్థాయిలో మినహాయించడానికి సంబంధించిన నిబంధనలను, పాన్ అనేదే లేని సందర్భాల్లో (non-PAN) మాత్రమే, వర్తింపచేస్తారు.
  - స్టేట్‌మెంటును సమర్పించడానికి ఉద్దేశించిన తేదీ వరకు టీసీఎస్ చెల్లింపులో జాప్యాలు జరిగిన కేసులను అపరాధిగా ప్రకటించ కూడదనే (డీక్రిమినలైజేషన్) వెసులుబాటునిచ్చారు.
- నియమ పాలన భారాన్ని తగ్గించడం
  - చిన్న చారిటబుల్ ట్రస్టులు, సంస్థలకు నియమ పాలనకు సంబంధించిన బాధ్యతల బరువును (కాంప్లయన్స్ బరెన్) ఆయా ట్రస్టుల్లో, సంస్థల నమోదు కాలాన్ని.. 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలకు పెంచడం ద్వారా.. తగ్గిస్తున్నారు.
  - సెల్ఫ్-ఆక్యుపైడ్ ప్రాపర్టీల వార్షిక విలువను సున్నా (నిల్) గా క్లెయిం చేసుకొనే ప్రయోజనాన్ని ఎలాంటి షరతులకు తావు ఇవ్వకుండా ఆ తరహా రెండు సెల్ఫ్-ఆక్యుపైడ్ ప్రాపర్టీలకు విస్తరించనున్నారు.
- వ్యాపార నిర్వహణలో సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)
  - మూడు సంవత్సరాల కాలానికి గాను అంతర్జాతీయ లావాదేవీల కేసుల్లో ఆర్మ్స్ లెంత్ విలువ నిర్ధారణ కోసం ఒక పథకాన్ని తీసుకువస్తారు.
  - అంతర్జాతీయ పన్నుల విధానంలో న్యాయస్థానాలకు వెళ్లి వేసే దావాల్ల సంఖ్యను తగ్గించడానికి, అంతర్జాతీయ పన్నుల విధానంలో నిశ్చితత్వాన్ని తీసుకు రావడానికి సేఫ్ హార్బర్ రూల్స్ పరిధిని విస్తరించనున్నారు.
  - వ్యక్తులు జాతీయ పొదుపు పథకం (నేషనల్ సేవింగ్స్ స్కీమ్..ఎన్ఎస్ఎస్) నుంచి 2024 ఆగస్టు 29 న గాని, లేదా ఆ తరువాతి నుంచి గాని ఉపసంహరించుకొనే మొత్తాలపై మినహాయింపు సదుపాయం లభిస్తుంది.
  - సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాలకు మొత్తంమీద పరిమితులకు లోబడి ప్రస్తుతం లభిస్తున్న వెసులుబాటునే ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలకు కూడా అందించనున్నారు.
- ఉద్యోగకల్పన, పెట్టుబడి

ఎలక్ట్రానిక్స్ తయారీ పథకాల విషయంలో పన్నుల పరంగా నిశ్చితి

- ఎలక్ట్రానిక్స్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేసే లేదా ఆ తరహా కర్మాగారాన్ని నడిపే ఒక రెసిడెంట్ కంపెనీకి సేవలను అందించే ప్రవాసులకు సంభావ్య పన్ను పద్ధతి (ప్రిజంప్టివ్ ట్యాక్సేషన్ రెజీమ్)ని అమల్లోకి తీసుకు రానున్నారు.
- ప్రత్యేక వర్గానికి చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్లకు సరఫరా చేయడానికి గాను కాంపొనంట్స్‌ను నిలవ చేసే

ప్రవాసులకు పన్నును విధించడానికి ఒక సేఫ్ హార్బర్ నియమాన్ని ప్రవేశపెడతారు.

అంతర్దేశీయ నౌకలకు పన్ను విధింపు పథకం

ఇప్పుడు అమలు చేస్తున్న నౌకల్లకు పన్ను విధింపు పథకాన్ని (టన్నేజ్ ట్యాక్స్ స్కీము) ఇండియన్ వెసల్స్ యాక్టు, 2021 పరిధిలో నమోదైన అంతర్దేశీయ నౌకలు (ఇన్‌లాండ్ వెసల్స్)కు కూడా వర్తింపచేసారు. ఈ నిర్ణయంలోని ఉద్దేశం దేశంలో అంతర్దేశీయ జల రవాణాను ప్రోత్సహించాలన్నదే.

- అంకుర సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహం

2030 ఏప్రిల్ 1 కన్నా ముందుగా ఏర్పాటయ్యే అంకుర సంస్థల (స్టార్ట్-అప్స్)కు 5 సంవత్సరాల దాకా విస్తరణ తాలూకు ప్రయోజనాలను అందించనున్నారు.

- ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులు (ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్..ఏఐఎఫ్)

మౌలిక సదుపాయాల్ల కల్పన రంగం, ఆ తరహా ఇతర రంగాలలో పెట్టుబడుల బాధ్యతను తీసుకొంటున్న ఒకటో కేటగిరీ, రెండో కేటగిరీ ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధుల (ఏఐఎఫ్‌ల)కు సెక్యూరిటీల నుంచి అందే లాభాలపై తప్పనిసరిగా పన్నును విధించాలని ప్రతిపాదించారు.

- సావరిన్, పెన్షన్ ఫండులకు పెట్టుబడి తేదీని పొడిగించడం

సావరిన్ వెల్త్ ఫండ్‌లలో, పెన్షన్ ఫండ్‌లలో పెట్టుబడులు పెట్టడానికి గడువును మరో 5 సంవత్సరాల పాటు పొడిగించి 2030 మార్చి 31గా పేర్కొన్నారు. ఆయా ఫండ్ల నుంచి మౌలిక సదుపాయాల రంగానికి ఆర్థిక పోషణను ప్రోత్సహించాలన్నదే ఈ నిర్ణయం ప్రధానోద్దేశంగా ఉంది.

పరోక్ష పన్నులు

పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించి కస్టమ్స్ సుంకాల వ్యవస్థ హేతుబద్ధీకరణ

2025-26 కేంద్ర బడ్జెట్ ప్రతిపాదిస్తున్న మార్పులు:

i. 2023-24 బడ్జెట్ లో తొలగించిన ఏడు సుంకాల్లకు అదనంగా మరో ఏడు రకాల సుంకాలను తొలగింపు. ఇకపై 'జీరో' రేటు సహా కేవలం ఎనిమిది రేట్లు అమల్లో ఉంటాయి.

ii. కొద్ది వస్తువుల మినహా మిగతా వస్తువులపై అనుగుణమైన సుంకాల విధింపు, తద్వారా దిగుమతి సుంకం నిర్వహణ సులభం. మినహాయించిన వస్తువుల దిగుమతి సుంకం తగ్గనుంది.

iii. ఏదేని వస్తువు/సేవపై ఒకటి కంటే ఎక్కువ పన్ను విధించరాదు. దాంతో సామాజిక సంక్షేమ పన్ను చెల్లిస్తున్న 82 సేవలకు ఇకపై పన్ను నుంచి మినహాయింపు లభించనుంది.

పరోక్ష పన్నుల ద్వారా లభిస్తున్న రూ. 2600 కోట్ల ఆదాయాన్ని కోల్పోనున్న ప్రభుత్వం

దిగుమతి చేసుకునే ఔషధాలు/మందులకు పన్ను ఊరట

- 36 ప్రాణాధారమైన మందులు/ఔషధాలను మౌలిక కస్టమ్స్ సుంకం (బీసీడీ) జాబితా నుంచి తొలగించారు. ఇకపై వీటిపై ఎటువంటి దిగుమతి సుంకాన్నీ వసూలు చేయబోరు.
- 6 ప్రాణాధార మందులపై 5% రాయితీతో కూడిన కస్టమ్స్ సుంకం.
- రోగుల సంక్షేమార్థం, ఫార్మా కంపెనీల ఆధ్వర్యంలో నడిచే కార్యక్రమాల్లో వినియోగించే ప్రత్యేక మందులపై ఎటువంటి బీసీడీ చెల్లించనక్కరలేదు. ఈ జాబితాలోకి మరో 13 రోగుల సంక్షేమ కార్యక్రమాలు, 37 మందులను జోడించారు.

దేశీయ ఉత్పాదనకు, విలువ జోడింపు ప్రక్రియలకు చేయూత

- కీలక ఖనిజాలు:
  - కోబాల్ట్ రజను, వ్యర్థాలు, లిథియం-అయాన్ బ్యాటరీ వ్యర్థాలు, సీసం, జింకు తదితర 12 కీలక ఖనిజాలపై ఇకపై ఎటువంటి బీసీడీ వసూలు చేయరు.
- జౌళి రంగం:
  - మరో రెండు రకాల నాడె-రహిత మగ్గాలకు బీసీడీ నుంచి సంపూర్ణ మినహాయింపు.
  - అల్లిక వస్త్రాలపై సుంకం పరిధిని "10% లేదా 20%" నుంచి "20% లేదా కిలోకి రూ.115" కి మార్పు – వీటిలో ఏది అధికమైతే ఆ రుసుము చెల్లించవలసి ఉంటుంది.
- ఎలక్ట్రానిక్ వస్తువులు:
  - 'ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ డిస్ప్లే' పై బీసీడీ 10 శాతం నుంచి 20 శాతానికి పెంపు
  - ఓపెన్ సెల్, విడిభాగాలపై బీసీడీ 5 శాతం మేర తగ్గింపు
  - ఓపెన్ సెల్స్ లో వినియోగించే కొన్ని విడిభాగాలకు బీసీడీ నుంచి పూర్తి మినహాయింపు.
- లిథియం-అయాన్ బ్యాటరీ:
  - ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) బ్యాటరీ ఉత్పాదనలో వినియోగించే 35 అదనపు పరికరాలు, మొబైల్ ఫోన్ ఉత్పాదనలో వినియోగించే 28 అదనపు సామాగ్రికి బీసీడీ నుంచి పూర్తి మినహాయింపు.
- సముద్రయాన రంగం:
  - ముడి సరుకులు, విడిభాగాలు సహా ఓడల నిర్మాణంలో వినియోగించే ఇతర ఉత్పత్తులకు రానున్న పదేళ్ళ పాటు బీసీడీ నుంచి మినహాయింపు.
  - పాత ఓడల భాగాల పునర్వినియోగానికి సంబంధించి ప్రస్తుత పద్ధతి కొనసాగింపు.
- టెలి కమ్యూనికేషన్స్:
  - క్యారియర్ గ్రేడ్ ఎథర్ నెట్ స్విచ్చులపై బీసీడీ 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గింపు

ఎగుమతులకు ప్రోత్సాహం

- చేనేత ఉత్పత్తులు:
  - ఎగుమతి కాల పరిమితి ఆరు నెలల నుంచి ఏడాది కి పొడిగింపు, అవసరాన్ని బట్టి మరో మూడు నెలల అదనపు సమయం.
  - డ్యూటీ-ఫ్రీ (దిగుమతి సుంకాలు లేని) జాబితాలో మరో తొమ్మిది ఉత్పత్తుల చేరిక.
- తోలు పరిశ్రమల రంగం:
  - వెట్-బ్లూ రకం ప్రత్యేక తోలుకు బీసీడీ నుంచీ మినహాయింపు.
  - క్రస్ట్ లెదర్ దిగుమతి సుంకం పై 20% రాయితీ.
- సముద్ర ఉత్పత్తులు:
  - 'సురిమి' గా పిలువబడే ఫ్రొజెన్ చేపల పేస్ట్ ఉత్పత్తి, పేస్ట్ నుంచి తయారయ్యే ఇతర ఉత్పత్తులపై విధించే బీసీడీ 30 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు.
  - చేపల, రొయ్యల ఆహారం లో వినియోగించే 'ఫిష్ హైడ్రోలైసేట్' పై ప్రస్తుతమున్న 15 శాతం బీసీడీ 5 శాతానికి తగ్గింపు.
- రైల్వే సరుకుల నిర్వహణ - దేశీయ సంస్థలు:
  - విమానాలు, ఓడల మరమ్మతు పరిశ్రమలకు కల్పించే సౌలభ్యాలను రైల్వే ఉత్పత్తుల మరమ్మతు సంస్థలకు, ఆయా విడిభాగాలకు విస్తరణ.
  - ఇటువంటి విడి భాగాల ఎగుమతి కాలపరిమితి ఆరు నెలల నుంచి ఏడాదికి పొడిగింపు... అవసరాన్నిబట్టి మరో ఏడాది పాటు పొడిగింపు.

సులభతర వాణిజ్యం

- తాత్కాలిక అంచనా కాల పరిమితి:
  - తాత్కాలిక అంచనా కాల పరిమితి రెండేళ్ళుగా నిర్ధారణ, మరో ఏడాది పొడిగింపునకు అవకాశం.
- స్వచ్ఛంద పన్ను చెల్లింపు:
  - ఎగుమతి, దిగుమతిదారుల కోసం కొత్త పథకం – కస్టమ్స్ అనుమతులు లభించిన అనంతరం, తమ వస్తువుల గురించి స్వచ్ఛందంగా ప్రకటన, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా, కేవలం వడ్డీతో కూడిన పన్నును చెల్లించే సౌకర్యం
- దిగుమతి చేసుకున్న విడిభాగాలతో తయారయ్యే వస్తువుల ఉత్పాదన కాలపరిమితి పొడిగింపు:
  - దిగుమతి చేసుకున్న విడిభాగాలతో తయారయ్యే వస్తువుల ఉత్పాదనకు సంబంధించి, నిబంధనల మేర, ఆరు నెలల నుంచి ఏడాదికి కాలపరిమితి పొడిగింపు
  - ఇటువంటి వస్తువుల ఉత్పాదన చేపట్టే దిగుమతిదార్లు మాసిక నివేదికకు బదులుగా త్రై మాసిక నివేదికను దాఖలు చేయవచ్చు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code – 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com